**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

తేది : డిసెంబర్ 15, 2016

**గౌరవనీయులైన ఎన్నికల కమీషనర్ వారికి,**
**ఆంధ్రప్రదేశ్.**

**ప్రచురణార్థం:** ఈరోజు సిపిఐ(యం) ప్రతినిధిబృందం రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారిని కలిసి ఇచ్చిన మెమోరాండంను ప్రచురణార్థం పంపుతున్నాను. **– జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

**ఆర్యా,**

**విషయము :– ఉపాధ్యాయ ఓటర్ల నమోదు – ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు జిల్లాల శాసనమండలి నియోజకవర్గం – కార్పోరేట్ విద్యాసంస్థల అక్రమ నమోదు – విచారణకు, చర్యకు విజ్ఞప్తి.**

ఉపాధ్యాయ నియోజకవర్గ ఎన్నికల్లో నారాయణ విద్యాసంస్థల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఒక పథకం ప్రకారం ఇష్టారాజ్యంగా ఓటర్ల నమోదు జరుగుతోందని, దీనివల్ల ఈ ఎన్నికల స్వభావమే మారిపోతుందని మేము గతంలో ఫిర్యాదు చేసినాము. మొదటి దశలోనే (నవంబరు 5 వరకు) ఈ ధోరణి ప్రారంభమైంది. కానీ ఈ రెండవ దశలో విచ్చలవిడిగా వేల ఓటర్ల నమోదవుతున్నారు.

వీరు ఎలాంటి నిబంధనలు పాటించడం లేదు. సంబంధిత అధికార్ల స్టాంపులు, సంతకాలు సృష్టిస్తున్నారు. అర్హతలేని అధికార్లచే ధృవీకరణలు చేయిస్తున్నారు. ఆన్‌లైన్‌లో ఇష్టం వచ్చినట్లు నమోదు చేస్తున్నారు. దీనికి క్రింది స్థాయి అధికార్లు ఏ రకమైన పరిశీలన లేకుండా ఆమోదిస్తున్నారు. కొన్ని సంధర్భాలలో తగిన యంత్రాంగం, పరిజ్ఞానం లేనందువల్ల కూడా ఈ ధరఖాస్తులు ఆమోదానికి నోచుకొంటున్నాయి. అందువల్లనే మేము ప్రైవేటు కార్పోరేట్ ఉపాధ్యాయ ఓటర్ల ధరఖాస్తులన్నీ ప్రత్యేకంగా పరిశీలించే యంత్రాంగం జిల్లా కలెక్టరు ఆఫీసులో వుండాలని కోరుతున్నాము.

ఈ సందర్భంగా నెల్లూరు జిల్లాలో కార్పోరేట్ విద్యా సంస్థలు ప్రత్యేకించి నారాయణ విద్యాసంస్థలు చేస్తున్న అక్రమాలు మీ దృష్టికి తెస్తున్నాము. సాక్ష్యాలతో సహా అందిస్తున్నాము.

**(ఎ) స్టాంపులు అతికించి, ఫోర్జరీ చేసినవి:**

ఇవన్నీ నారాయణ తదితర ప్రవేటు జూనియర్ కళాశాలలవి. వీటికి ఇంటర్‌మీడియేట్ బోర్డుకు చెందిన రీజనల్ సెక్షన్ ఆఫీసర్ ధృవీకరణ సంతకం చేయాలి. వీటిలోని అధికార స్టాంపులను ఒరిజినల్స్ నుండి కత్తిరించి అతికించి పెట్టారు. అధికారి సంతకంకూడా ఫోర్జరీలే. ఈ స్టాంపులు కూడా రెండురకాలుగా వున్నవి. (ఉదా. ఎ12, ఎ14 మిగిలిన వాటికంటే భిన్నమైనవి.) ఇటాంటివి 100 కు పైగా వున్నాయి.

**(బి) ఇంజనీరింగ్ కాలేజీలకు డి.ఇ.ఓ. సంతకం చేసినవి:**

ఇవన్నీ ప్రైవేటు ఇంజనీరింగు కళాశాలల అధ్యాపకులకు చెందినవి. వీటన్నింటికి జిల్లా విద్యాశాఖాధికారి (డి.ఇ.ఓ.) ధృవీకరణ సంతకం చేశారు. ఇంజనీరింగ్ కళాశాలలకు పాఠశాల విద్యారంగానికి సంబంధించిన డి.ఇ.ఓ. కు ఏ సంబంధం లేదు. అతని ఆఫీసులో ఇంజనీరింగ్ కళాశాలల ఏ రికార్డులు లభించవు.

పైగా తనకు ఏ విద్యాసంస్థ అధ్యాపకుడికైనా ధృవీకరణ సంతకం చేసే అధికారం వుందని డి.ఇ.ఓ. గారు ధీమాగా చెపుతున్నారు. ఇవి వందలు ఉంటాయి.

**...... 2వ పేజీ**

**(సి) సాధారణ గెజిటెడ్ ఆఫీసర్లు టీచర్ల సర్వీసుకు ధృవీకరించినవి :**

ఇవన్నీ నారాయణ ఫార్మా, విద్యాభోధనా కళాశాలల అధ్యాపకులవి. వీటికి సర్వీసు ధృవీకరణను విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న ఒక సాధారణ గెజిటెడ్ హోదా గల అసిస్టెంట్ ప్రొఫెసర్ చేశారు. వీరు ఏ విద్యాధికారి కాదు. వీరికి ఏ సంబంధము లేదు.

వీటిలో సి1, సి4, సి6 లకు మూడు సంవత్సరముల కనీస సర్వీసు లేదు.

**(డి) ప్రైవేటు డిగ్రీ కళాశాల అధ్యాపకులకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ధృవీకరించినవి :**

ఇవన్నీ వివిధ ప్రవేటు డిగ్రీ కళాశాలల అధ్యాపకులవి. వీటి ఓటర్ల సర్వీసును ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ గారు ధృవీకరించారు. వీరి వద్ద ఎలాంటి రికార్డులు ప్రవేటు కళాశాలలవి వుండే అవకాశం లేదు.

**(ఇ) జిల్లా అధికారి ధృవీకరణలు లేనివి :**

ఇవి వివిధ ప్రవేటు విద్యాసంస్థలవి. వీటిలో ఇంజనీరింగ్ కళాశాలలనుండి ఉన్నత పాఠశాలల దాకా వున్నాయి. వీటిలోని ఉపాధ్యాయ ఓటర్ల సర్వీసును ఏ విద్యాధికారి ధృవీకరించలేదు. అయినా ఓటర్ల లిస్టులోకి ఎక్కినవి.

**(ఎఫ్) జిల్లా విద్యాశాఖాధికారి స్టాంపులో తేడాలున్నవి :**

ఇవి లిటిల్ ఏంజల్స్ పబ్లిక్ స్కూలు, చిల్లకూరు టీచర్లవి. వీటిలోని డి.ఇ.ఓ. గారి అధికార స్టాంపు, 'బి' తరగతిలోని అదే డి.ఇ.ఓ. గారి స్టాంపుతో పోలిస్తే భిన్నంగా వుంది. ఒకే అధికారి రెండు రకాల స్టాంపులు వాడటం అనుమానాస్పదం.

ఇవి మా దృష్టికి వచ్చివి కొన్ని, ఇలా చూస్తే ఇంకా ఎన్ని రకాల అక్రమాలు వుంటాయో చెప్పలేము. వేలకు మించి వుంటాయాని చెప్పగలము.

ప్రస్తుతానికి నెల్లూరు జిల్లాకు చెందినవి మాత్రం మీకు సాక్ష్యాలుగా కొన్ని ఇవ్వగలుగుతున్నాము. ప్రకాశం, చిత్తూరు జిల్లాలలో కూడా ఇంతకంటే భిన్నంగా ఏమీ వుండవు.

ఇవన్నీ సాంకేతికాంశాలు. వీటిని పరిశీలించగల ప్రత్యేకాధికారుల్ని నియమిస్తే తప్ప వీటిలోని లోపాల్ని గుర్తించడం సాధ్యంకాదు.

కనీసం ఇవన్నీ ఆన్‌లైన్‌లో ఎన్నికల వరకు ఉంచగల్గితే వీటి పై అభ్యంతరాలు తెలపడం సులభమవుతుంది. పారదర్శకత వుంటుంది కాబట్టి తప్పులు చెయ్యడానికి జంకుతారు కూడా.

అలాగే వీటిని క్రాస్ చెక్ చేసేప్పుడు ఎన్నికల కమీషన్ పేర్కొన్న అటెండెన్సు రిజిష్టరు, ఇ.పి.ఎఫ్. ఖాతా, ఆన్‌లైన్ జీతాల చెల్లింపులు చూడగల్గినా ఒక మేర న్యాయం జరుగుతుంది.

ఇలా చేయడం ద్వారా ఈ ఎన్నికలు నిజాయితీగా, నిజమైన ఓటర్లతో జరిగేలా చర్యలు తీసుకొనగోరతాను.

**అభివందనములతో...**

| | | |
|---|---|---|
| **(వై. వెంకటేశ్వరరావు)** | **(వి. కృష్ణయ్య)** | **(పెనుమల్లి మధు)** |
| రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు | రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు | రాష్ట్ర కార్యదర్శి |